


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

### నిరాకరించుట

**మూలవాక్యము:**

**యేసు క్రీస్తు నిరాకరించబడ్డాడు:**

యెషయా 49:7 ఇశ్రాయేలు విమోచకుడును **పరిశుద్ధ దేవుడునగు యెహోవా మనుష్యుల చేత నిరాకరింపబడిన వాడును** జనులకు అసహ్యుడును నిర్దయాత్ముల సేవకుడునగు వానితో ఈలాగు సెలవిచ్చుచున్నాడు. యెహోవా నమ్మకమైనవాడనియు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పరచుకొనెననియు రాజులు గ్రహించి లేచెదరు.

**1. జ్ఞానులు వాక్యమును నిరాకరించుట:**

యిర్మీయా 8:9 జ్ఞానులు అవమానము నొందిన వారైరి. వారు విస్మయమొంది చిక్కునపడియున్నారు. వారు **యెహోవావాక్యమును నిరాకరించిన వారు**, వారికి ఏ పాటి జ్ఞానము కలదు?

**2. ఇశ్రాయేలీయులు దేవుని నిబంధనను నిరాకరించుట:**

యిర్మీయా 22:9 అచ్చటి వారు– వీరు తమ **దేవుడైన యెహోవా నిబంధనను నిరాకరించి** అన్యదేవతలను పూజించి వాటికి నమస్కారము చేసినందున ఆయన ఈలాగున చేసియున్నాడని చెప్పుదురు.

**ద్వితీ 29:25** మరియు వారు వారి పితరుల దేవుడైన యెహోవా ఐగుప్తుదేశములో నుండి వారిని రప్పించిన తరువాత **ఆయన తమతో చేసిన నిబంధనను వారు నిరాకరించిరి.**

**3. యాజకులే ధర్మశాస్త్రమును నిరాకరించుట:**

యెహె 22:26 దాని **యాజకులు నా ధర్మశాస్త్రమును నిరాకరించుదురు,** నాకు ప్రతిష్ఠితములగు వస్తువులను అపవిత్రపరుచుదురు, ప్రతిష్ఠితమైన దానికిని సాధారణమైన దానికిని భేదమెంచరు, పవిత్రమేదో అపవిత్రమేదో తెలిసికొనుటకు జనులకు నేర్పరు, నేను విధించిన విశ్రాంతిదినములను ఆచరింపరు, వారు మధ్య నేను దూషింపబడుచున్నాను.

**4. దేవుని ఆజ్ఞను దేవుని ప్రజలు నిరాకరించుట:**

మార్కు 7:9 మరియు ఆయన మీరు మీ పారంపర్యాచారమును గైకొనుటకు **దేవుని ఆజ్ఞను బొత్తిగా నిరాకరించుదురు.**

**5. ఇల్లు / సంఘము కట్టుటకు నిరాకరించుట:**

మార్కు 12:10 **ఇల్లు కట్టువారు నిరాకరించిన రాయి** మూలకు తలరాయి ఆయెను.

**6. బాప్తిస్మమనే దేవుని సంకల్పమును నిరాకరించుట:**

లూకా 7:30 పరిసయ్యులును ధర్మశాస్త్రోపదేశకులును అతనిచేత బాప్తిస్మము పొందక, తమ విషయమైన **దేవుని సంకల్పమును నిరాకరించిరి.**

7. నిరాకరించిన వాడు పరిశుద్ధుడు, నీతిమంతుడు:

అ.కా 3:14 మీరు **పరిశుద్ధుడును నీతిమంతుడునైన వానిని నిరాకరించి,** నరహంతకుడైన మనుష్యుని మీకు అనుగ్రహింపుమని అడిగితిరి.

8. నిరాకరించబడిన మోషేను దేవుడు హెచ్చించుట:

అ.కా 7:35 అధికారినిగాను తీర్పరినిగాను నిన్ను నిరాకరించినవాడెవడని వారు నిరాకరించిన యీ మోషేను అతనికి పొదలో కనబడిన దేవదూత ద్వారా దేవుడు అధికారిని గాను విమోచకునిగాను నియమించి పంపెను.

9. దిక్కులేని దరిద్రుల ప్రార్థన దేవుడు నిరాకరించడు:

కీర్తన 102:17 **ఆయన దిక్కులేని దరిద్రుల ప్రార్థన నిరాకరింపక వారి ప్రార్థన వైపు తిరిగియున్నాడు.**

10. రమ్యమైన దేశమును నిరాకరించుట:

కీర్తన 106:24 వారు **రమ్యమైన దేశమును నిరాకరించిరి** ఆయన మాట నమ్మకపోయిరి.

11. కట్టడలు మీరితే దేవుడు నిరాకరిస్తాడు:

కీర్తన 119:118,141 నీ కట్టడలను మీరిన వారినందరిని నీవు నిరాకరించుదువు వారి కపటలోచన మోసమే. నేను అల్పుడను నిరాకరింపబడిన వాడను అయినను నీ ఉపదేశములను నేను మరువను.

❖ ఎవరిని నిరాకరించకూడదు:

1. సహోదరుని నిరాకరించకు:

రోమా 14:10 అయితే నీవు నీ సహోదరునికి తీర్పు తీర్చనేల? **నీ సహోదరుని నిరాకరింపనేల?** మనమందరము **దేవుని** న్యాయపీఠము ఎదుట నిలుతుము.

2. బుద్ధి చెప్పే వానిని నిరాకరించకూడదు:

హెబ్రీ 12:25 **మీకు బుద్ధి చెప్పుచున్న వానిని నిరాకరింపకుండునట్లు చూచుకొనుడి.** వారు భూమి మీద నుండి బుద్ధి చెప్పిన వానిని నిరాకరించినప్పుడు తప్పించుకొనకపోయిన యెడల, పరలోకము నుండి బుద్ధి చెప్పుచున్న వానిని విసర్జించు మనము తప్పించుకొనకపోవుట మరి నిశ్చయము గదా.

3. ఉపదేశమును నిరాకరించకూడదు:

సామె 8:33 **ఉపదేశమును నిరాకరింపక** దాని నవలంబించి జ్ఞానులై యుండుడి.

4. దైవ సేవకులను నిరాకరిస్తే దేవునిని నిరాకరించినట్లే:

లూకా 10:16 మీ మాట వినువాడు నా మాట వినును, మిమ్మును నిరాకరించువాడు నన్ను నిరాకరించును, **నన్ను నిరాకరించువాడు నన్ను పంపిన వానిని నిరాకరించుననెను.**

❖ నిరాకరిస్తే:

నిరాకరించిన వారికి తీర్పు:

యోహాను 12:48 **నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు;** నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చును.